అరుణతార

కథలు సంకలనం: 16

# కొండవాగు

మరికొన్ని కథలు • 1992-93



తొలి ప్రచురణ : జూన్, 2016

ముఖచిత్రం : రాజు ఈపూరి

*ప్రచురణ*
**చరిత**
12-13-830/13/బి, ఫ్లాట్ నెం.103,
ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,
గోకుల్‌నగర్, తార్నాక,
సికింద్రాబాద్ - 500 017.
ఫోన్ : 9866559867

*ప్రతులకు*
నవోదయ బుక్‌హౌస్, హైదరాబాదు.
మైత్రి బుక్‌హౌస్, విజయవాడ.

***వెల రూ. 30/-***

*ముద్రణ*
చరిత ఇంప్రెషన్స్
హైదరాబాద్ - 500 020.

# కథల సూచిక...


| | | | |
|---|---|---|---|
| 1. | పిడికిలెత్తిన రైతు | - ఆర్వీ | 7 |
| 2. | వేగుచుక్క | - ఆజాద్ | 12 |
| 3. | హలో వెంకటేశం<br>ఓ ఫైవుంటే సర్దు | - విరసం, చిత్తూరు జిల్లా యూనిట్ | 24 |
| 4. | త్యాగాల వనం | - రాప్తాడు గోపాలకృష్ణ | 29 |
| 5. | ఐశ్వర్యం ఎదుట దారిద్ర్యం | - శ్రీశ్రీ | 30 |
| 6. | పిప్పి మనిషి | - స్వామి | 32 |
| 7. | భౌ భౌ | - *..??..* | 41 |
| 8. | దగ్ధం | - *ఆర్. శశికళ* | 46 |
| 9. | కొండవాగు | - పెద్దన్న | 54 |
| 10. | నిరసన | - కారెంపూడి మార్కేండేయ | 81 |
| 11. | సారాజహాఁసే అచ్ఛా... | - బజరా | 88 |
| 12. | నివురుగప్పిన నిప్పు | - సముద్రుడు | 90 |

# పిడికిలెత్తిన రైతు

ఆర్వీ

"ఉప్పలన్నా, బండి పాటకు పోతానాదే ఇయ్యాల" – అప్పటికింకా తెల్లారటానికి బారెడు పొద్దుంది. వరంగల్‌కు, ఉల్లోకు ఎడ్లబండి కొట్టుకొని పొట్టపోసుకునె ఉప్పలయ్య అప్పుడే లేచి ఎడ్లకు సొప్పెత్తాండు. ఆ మసక మసకలో మాట్లాడిందెవరో అర్థమయి, "ఆ పోతాంది, మన సుక్కరాయలింగుది పత్తెస్కపోతాన. ఎందుకురా, ఎవన్నా ఏస్క రావాల్నా".

కొత్తపెల్లి గంగయ్యకి ఒక్కసారి నిరాశ ఆవరించింది. "ఉన్న పత్తిచేను ఎండి పోబట్టె– నీల్లు గట్టాన్కి పైపులు ఏస్కరావాన్నె" గంగడు.

"అయితే పగటాల్లకు మార్కెట్‌కాడికి రాపో. మన రెడ్డోల్ల దుకాణం కాడుంట" అంటు బొక్కెన్ల తౌడేసి కలియబెడ్తాండు.

"ఆఁ ఆఁ" అనుకుంట గంగడు ఎనక్కి తిర్గి గుడిసెవైపు నడక సాగించిండు. ఇంకా తెల్లారలేదు. తన బతుక్కి కూడ దారి కన్పించడం లేదు. నాల్గేండ్లకాంచి వున్న రెండెకరాల రాగట్ల పత్తినే ఏత్తాండు. ఓ యేదు కాకపోయిన ఓయేడైన పండదా అని. కాని ఎప్పటికప్పుడు చేతులు దులుపుకున్నట్టె కాబట్టె, అయ్య సావుకు జేసిన అప్పు మిగుల్తాంది. రెండు రెండు నాలుగు రెక్కలు మిగులుతానయ్. తనతో పాటు కాయకష్టం చేసే రామిని యాజ్జేసుకుంటు స్వగతంగా అనుకున్నాడు.

ఎదురుగా గుడిసె కన్పించింది. గంగడి పెళ్ళాం రామక్క లేచి ఆకిలూడ్తాంది. చిన్నపొల్ల రామక్క కాల్లు పట్టుకొని ఒకటే ఏడుపు ఏడుత్తాంది. కల్లెంబట నీల్లు, ముకెంబట చీమిడి, ఒంటిమీద బొత్తమీదకు ఎక్కిన గౌను.

గంగనికి అక్కడ నిలబడ బుద్దిగాక "నీ పోరగాండ్ల పెండ్లాం..." అనుకుంట ముందుకు నడుత్తుంటే, "గింతపొద్దుగాల ఎటయ్య" అంది రామి. కాని అదేం వినబల్లె చిరాకులో వున్న గంగడికి. అయినా రామికి తెల్సు ఆయనెక్కడికి పోతాండో. వారం రోజుల కాన్నుండి మనసుల మనసు లేకుండా వుంటాండు. ఆయన రందెందో రామికి బాగా తెల్సు. పత్తేసిన కాన్నుండి ఒక్క రోజన్నా వానలేదు. ఇప్పటికి నాలుగు తడులు వేసిన మల్లవారం కానుండి ఎండకు బోల్సు (పూత) రాలిపోతాంది. ఆకెండి పోతాంది. మల్ల తడెయాల్నంటే పైపులు కిరాయి కావాలే. ఇంజను కిరాయి కావాలే. బాయిన్నోని కాల్లు పట్టుకోవాలే. ఇప్పటికే పంటపేరు మీద మూడువేల అప్పైంది. మల్ల ఎప్పటి శిప్ప యెన్గల్నె వుండే. కామి ఒక్కసారి దీర్ఘంగా నిట్టూర్పు విడిచి ఈ లోకంలకు వచ్చె వరకు – కాల్లు పట్టుకొని రాగాలు తీస్తున్న నర్సిని చూసి చిరాకేసి ఒక్కటి చరిసింది. దాంతో ఇగ నోరు నెత్తిన పట్టుకొన్నది నర్సి.

✠ ✠ ✠

అది సాయంత్రం.

ఉప్పలయ్య బండి ఊళ్ళోకి అడుగుబెట్టింది.

"అరె కొట్టరాదురా" ముందున్న గొర్లమందను కొట్టుకపోతున్న గొల్లోల్ల అయిలిగాన్నిచూసి అరిచాడు ఉప్పలయ్య. గంగడు బండిలో వున్న పైపుల మీద కూచున్నాడు. ఉప్పలయ్య పగ్గాలు పట్టుకొని బండి నడిపిస్తున్నడు. గొల్లోల్ల అయిలిగాడు ఎనక్కి తిర్గి "నీ యవ్వ ఆగరాదే, వున్నది గింతంత సందేనాయె. ఎక్కడికి పోతయె గొర్లు" అంటూ గొడ్డలి భుజానేసుకొని గొర్లను అదిలిత్తాండు.

ఇదంతా బండి మీదుండి సూత్తున్న గంగడు మనసుల 'గీ పోరగాండ్లకు ఎవ్వడు చెప్పెటట్టు లేదు. సంఘపోల్లు వత్తాండ్లు పనీపాట లేని పోరగాండ్లను ఎంబడేస్కొని పాటలు నేర్పి, నాలుగు మాటలు జెప్పి ఎటుగానోల్లను జేత్తాండ్లు. మొన్న నాల్రోజుల కింద ఊల్లె సారా దుకాణం పగలగొడ్తానపుడు చూసిన గంగనికి యమకోపమొచ్చిందికాని, పోరగాండ్లు యేం ఇనెటట్టు లేరని ఊరుకున్నడు. పక్కూల్లె నుంచి దొంగసార వత్తనే వుండే, రేటెక్కువ బెట్టి అమ్ముతనే వుండే, వాన్నేం జెత్తాండ్లు. సంఘపోల్లు మీటింగు బెట్టి రైతులు ఇట్ట కట్టబడ్తాండ్లు, అట్ట కట్ట బడ్తాండ్లు మనం ఎదురు తిర్గాలన్నని చెప్పె. గవన్ని ఎవడు చెయ్యాలె. ఏం జెయ్యాల్నన్న బక్క పాదోని మీదనే వీల్ల జులుం' బండి గుడిసె దగ్గరికి వచ్చింది.

# హలో వెంకటేశం ఓ ఫైవుంటే సర్దు

*విరసం, చిత్తూరుజిల్లా యూనిట్*

అప్పు చేసినా నిప్పంటి సారా తాగాలన్నాడోయ్ శాస్త్రకారుడు. చుట్టుపక్కల ఆయొక్క నక్సలైట్లు యెవరూ లేరు గదా, యేవిటో వీళ్ళు కూడా యీ మధ్య గాంధీగారి మాయలో పడి మద్య నిషేధం అని గట్టిగా పట్టుక్కూచున్నారు. అందుకే యెమర్జెన్సీ నుండి పటాన్‌చెరు దాకా ఈ గాంధీబాబుల్ని లెక్కబెట్టి మరీ మర్డర్‌లు చేశారు మన గాడ్సేగారి గ్రాండ్ సన్స్. దాన్సిగదరగ! గాడ్సే అనగానే యెందుకో గాని మన సి.యం.గారే గుర్తుకొస్తాడు. యేమాటకామాటే చెప్పుకోవాలి, భలే సరసుడోయ్ మనిషి. మొన్నా మధ్య ఆయనతో బాటు పార్టీలో వున్నప్పుడు.... అదిగో యేమిటో సస్పీషియస్ లుక్కూ మీ నాన్న అగ్నిహోత్రావధానుల్లా! గిరీశం గారేమిటీ అలాంటి వెధవ పార్టీలో జేరడమేమిటా అనా, డామిట్ యిటీజ్ గ్రేస్ ఇన్ గ్రాటిట్యూడ్ మైడియర్ వెంకటేశం. వర్స్ దాన్ సెల్లింగ్ బోయ్స్ ఫర్ ది డౌరీ! పార్టీ అంటే పార్టీయే నన్నమాట. కొనకంటా విను.

"తుపాకీ పట్టను– పట్టనివ్వం" అన్నాడోయ్ భళ్ళున ముండాకొడుకు. నాకిక నవ్వాగింది కాదు. సెకండ్ రౌండ్‌లోనె ధణుతెగిరిపోయిందనుకో. వున్న తుపాకులు చాలక బోర్డరు సెక్యూరిటీ ఫోర్స్‌ను కూడా తెలంగాణాలో దించి యీ బొట్లేరు ముక్కలనడం యేం సబబు? అయినా తమరు యెన్ని హత్యలు చేయించి ముఖ్యమంత్రి అయ్యారో పాతబస్తీ మరిచి పోయిందనుకుంటున్నావా జనార్ధనా?" అని అడిగేశా. గిక్కురుమిక్కురు మనలా అంతలావు జెంటిల్మేనున్నూ.

యింతలో యెక్కడున్నాడో యేమోగాని దూసుకొచ్చాడోయ్ హోమ్ మినిష్టరు మైసూరారెడ్డి. ఈయన జిత్తులకు జాకాల్ తెలివికి బిగ్ యాస్. మొన్నామధ్య హైద్రాబేడ్‌లో జర్నలిస్టు రసూల్ భాయిని లాగించేశాళ్ళే. యే దౌర్భాగ్య క్షణంలో ఆ హవానా చుట్టలు విసర్జించి యీ హవాయి చెప్పుల్లోకి దిగానోగాని ప్రతి వెధవా యేకవచన ప్రయోగం చేస్తున్నాడోయ్. నోర్ముయ్! ఆ, అలా వులికిపడకు, నిన్ను కాదు – నన్నే, అలా అన్నది హోమ్మినిష్టర్. "తుపాకులతో అధికారం చలాయించడానికి ప్రయత్నించే ముఠాలను బతకనివ్వం" అని తూలుకుంటూ డైలాగ్ కొట్టాడు. "పిడుగు బడినా అడుగు తొణకం కదా మనం. ఆ యొక్క బెనారసీ యూనివర్సిటీలో వేద పండితులు పీలికలు తెంపుకొని జంపు చేసినప్పటి ఘనాపాటీ లెక్చరు వొకటి కొట్టా."

"చాలా మంచి నిర్ణయమండీ. ఇది కడప జిల్లాలోని తమవారి ముఠాలకు కూడా వర్తిస్తుందా హోమ్ మంత్రిగారూ? రాజశేఖరరెడ్డి, దివాకరరెడ్డి, వెంగళరెడ్డి, శివారెడ్డి, శేషశయనరెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి ఆదిగా గల రాయలసీమ కాంగ్రెస్, తెలుగుదేశం నాయకుల ముఠాలకు కూడా వర్తిస్తుందాండీ? అనేసరికి ఆ యొక్క బిట్రగుంట ప్యాసింజరు బోగి చుండూరు దగ్గర లేచినట్లు లేచి విరుచుకు పడిపోయాడు పూర్ క్రీచర్? అయినా నిప్పంటి సారా గనుక నిషా దిగలేదనుకో. అవునూ టాక్ ట్రాక్ తప్పి యింతదూరం వచ్చిందేమిటి చెప్మా! యివాళ నిప్పంటి సారా మీద కదా లెక్చరు, నోట్ బుక్కు తీస్కో, అప్పుచేసి కొంప గుల్లయినా నిప్పంటి సారా తాగాలోయ్. అది యెట్లనన్ –

"అడ్డదిడ్డముగా అప్పులు చేసి
ఆలిండియానే తాకట్టు పెట్టి
అమెరికా బ్యాంకిలో బిచ్చమెత్తి
పౌరుల హక్కులపై తుపాకులెత్తి వందకోట్ల ప్రజా
ధనంతో సిగ్గులేకుండా పార్టీ చేసుకుంటూ
దేశాన్ని తిరుపతిలో తిరుక్షవరం చేస్తున్న పీవి
నరసింహారావు ప్లీనరీ పీడరీతిన్"

దీని ఛందస్సు పీకందం. యిది "త్రివర్ణ రహస్య గాథ" కిష్కింధ కాండలో ఆరున్నొకటో పద్యం. వ్యాస మహాముని రాశాడోయ్. యేమిటీ రాయలేదంటావా నీ అనుమానం సిగ్గోసిరి. రాయకపోతే రాసి వుండాల్సిందోయ్ గుంటడూ. మరి

# పిచ్చి మనిషి

## స్వామి

పొద్దున పది గంటలు కావస్తాండె. ఆఫీసులకు పోయే టైము కాబట్టి క్లాక్ టవర్ రోడ్డు చానా రష్షుగా ఉండె.

మా తోటలో ద్రాక్ష చెట్ల పూతల్ని పురుగులు నాకేస్తాంటే, వాటిని కంట్రోల్ చేసేదానికి నువాక్రాన్ కొనుక్కోస్తామని మందుల షాపుకు పోతాంటి స్కూటర్‌లో.

మా పిత్రుదేవుడు తహసిల్‌దారుగా పనిచేసి రెండు చేతులా సంపాదించి రిటైర్డ్ అయిపోయి కూర్చున్నాడు. అతడు ముప్పై ఏండ్లపాటు గవర్నమెంటుకు అందించిన సేవలకు ప్రతిఫలంగా ప్రస్తుతం నెలనెలా పెన్షన్ తీసుకుంటాన్నాడు.

మా పెద్దన్న డాక్టరీ చదివి ప్రైవేట్ క్లినిక్ పెట్టుకుని బాగానే సంపాదిస్తాన్నాడు రోగుల మీదపడి! రెండో అన్న బిటెక్ చేసి జె.ఇ.గా పనిచేస్తా మా తండ్రికి తగ్గ కుమారరత్నం అనిపించుకుంటాన్నాడు. నేను కూడా మా అన్నల మాదిరే లంచాలు వచ్చే ఒక మంచి ఉద్యోగం వెతుక్కోకుండా పనికిమాలిపోయినానని మా తండ్రిగారి విచారం.

నా స్కూటర్ పెద్ద బజారులో మలుపు తిరగ్గానే బ్రేక్ వేసి రక్కున ఆగిపోతి. అక్కడ రోడ్డువారగా పైమీద నెట్టులేకుండా పడిపోయిండె ఒక మనిషి. ఆ మనిషి పక్కనే రంగు వెలిసిపోయిన ఒక పాత దుప్పటీ, అడుక్కునే సత్తుగిన్నే పడి ఉండె.

అతని మూతిమీద ఈగలు వాలి అతడు కార్చుకునే జొల్లుని పోటీలుపడి నాక్కుంటాంటే, నా ఒళ్ళు అసహ్యంతో జలదరించె.

అతని మొగం పక్కే నిదానించి చూస్తా ఉలిక్కిపడితి. ఆ మనిషి ఇంకెవరో

కాదు, నల్లప్ప! మా నల్లప్ప!! నేనింకా చిన్నప్పుడు, మా తోటలో ఏడేండ్లు జీతగానిగా పని చేసిండె.

నా బాల్యం నాటి జ్ఞాపకాల్తో ముడిపడిపోయిన వ్యక్తి నల్లప్ప! మా తోటలో ఇప్పుడున్న ద్రాక్షచెట్లు పెరిగి పెద్దయింది ఈ నల్లప్ప చేతుల్లోనే!

ద్రాక్ష మొక్కలు ఏపుగా ఎదిగి తీగలు సాగి నేలమీదకు పాకుతాంటే, దాన్లకు బొంగులు సపోర్టుగా పెట్టె నల్లప్ప. ఆ బొంగుల మీదుగా దాన్లని పందిరి మీదికి తీసుకునిపోయి వదిలి ఇంక అల్లుకుంటా పొండి నా బిడ్డలారా అన్నట్లు వాటిని సంరక్షించె నల్లప్ప.

ద్రాక్షపాదులు తిరగ్గొట్టె.

గంపల్తో ఎరువులు మోసి నీళ్ళు పెట్టె.

గాల్లో ఊగే దీపాన్ని చేతులు అడ్డంపెట్టి కాపాడినట్ల ద్రాక్ష చిగుర్లకు మందు కొట్టి పురుగు అంటకుండా కాపాడె. అవి పూతవట్టి నిండు గర్భిణీ స్త్రీల మాదిరి కళకళ లాడతాంటే కళ్ళ నిండుగా చూసుకుంటాండె. రాత్రి మంచు కురుస్తాంటే పందిరికింద పొగపెట్టి ఆ గర్భిణీ చెట్లకు వెచ్చదనం కల్పిస్తా, అవి కడుపు పండి ఇంతింత గొలల్ని విరగ్గాస్తే గర్వంగా చూసుకుంటాండె.

నన్ను భుజంమీద మోస్తాండె.

ఈయన మా చిన్నయ్య! పెరిగి పెద్దయినంక ఈయనే నాకు జీతమిచ్చేది! అని తోటి కూలోళ్ల దగ్గర మురిసిపోతాండె.

అప్పటికి ముసిలోన్ని అయిపోయింటాను కదా అయ్యా! ముసిలి నల్లప్పకు పని చేతకాదని నన్ను పనిలోంచీ తీసేస్తావా? అని దిగులుగా మొగంపెట్టి నవ్వుతాండె.

అనగనగా ఇద్దరు. ఒకడు ఇసక తప్పిడి, ఇంకొకని పేరు పేడ తప్పిడి అని కథలు చెప్తాండె.

కానవా నారదా, కానవా నారదా! అని బయట నాటకం పదాలు పాడతా నాతో కూడా పాడిస్తాండె.

నా వీపుకి మునగబెండ్లు కట్టి మా బాయిలో ఈత నేర్పిస్తాండె. నాకు ఈత విద్య వచ్చింది ఈ నల్లప్పవల్లే.

చెనిక్కాయి పాసేటప్పుడు నన్ను మడకమీద కూర్చోబెట్టుతాండె. టైరు బండి తోలేటప్పుడు, నేను బంగపోతే నా చేతికి పగ్గాలు ఇస్తాండె.

కొడివిలి పట్టుకుని వంగితే, ఇద్దరు కూలోళ్ల మునాల్లోని పైరును ఒక్కడే చకచకా కోసుకుంటా పోతాండె నల్లప్ప!

# కొండవాగు

## పెద్దన్న

**1**

రెండు జతల బట్టల్తో, జిప్పు బ్యాగు భుజానికి తగిలించుకొని ఇంటినుండి బయల్దేరాను. అడవిలో అవసరం కాగల కొద్దిపాటి వస్తువుల్ని ముందే కొనుక్కున్నాను. అలా మార్చి నెల 13వ తారీఖున ఆంధ్రదేశం కోస్తాజిల్లాల నుండి బయల్దేరిన నేను, అంచలంచలుగా పదహారు వందల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి, నాలుగవ రోజుకు దండకారణ్యాన్ని ఆనుకునివున్న ఓ ప్రసిద్ధమైన పట్నాన్ని చేరాను.

అక్కడే కామ్రేడ్ తారాచంద్, కామ్రేడ్ సహర్ష కలిశారు. సహర్ష తానూ అధ్యయన తరగతులకు హాజరవడానికి వచ్చాడు. మా ఇద్దర్నీ అడవిలోకి తీసుకు వెళ్ళవల్సిన బాధ్యత తారాచంద్‌ది!

ఆ రోజు సాయంత్రం 6 గంటలకు ముగ్గురం రైలు ఎక్కాం, పూర్తిగా అడవిని ఆనుకునివున్న ఓ చిన్నస్టేషన్‌ను చేరడానికి! అక్కణ్ణుండి అడవిలోని ఓ ఆదివాసి పల్లెను చేరాలి!

మేమా స్టేషన్‌లో దిగేసరికి రాత్రి తొమ్మిది దాటింది. మమ్మల్ని పల్లెకు తీసుకువెళ్ళడానికి వచ్చిన ఆదివాసీ యువకులు స్టేషన్ దగ్గర కలిశారు. వాళ్ళు తారాచంద్‌కు పరిచయులే!

వాళ్ళల్లో పెద్దగా వున్న మధ్య వయస్కుడు, తారాచంద్‌తో మాట్లాడాడు. అందరూ కరచాలనం చేసి లాల్‌సలాం చెప్పారు మాకు!

అంతా చీకటి! దట్టమైన అడవి!

ఆదివాసీ యువకులు ముందు నడుస్తూన్నారు. మేము వాళ్ళని అనుసరిస్తూన్నాం. కామ్రేడ్ తారాచంద్‌కు అడవినడక అలవాటే! కామ్రేడ్ సహర్షకు ఫరవాలేదు! కానీ, చీకట్లో, అందులో అడవిలో నడవడం నా వూహకు అందని విషయం...

మధ్య మధ్య టార్చి వేసుకుంటూ నడుస్తూన్నాను. మాటిమాటికీ వెనకబడి పోతూన్నాను. ఎక్కువసేపు టార్చిని వేయడానికి బెరుగ్గావుంది – 'గెరిల్లాలకు రాత్రి పూట్ల లైటు శత్రువు' అన్న సూక్తి జ్ఞప్తికి వస్తోంది.

వాళ్ళు దారిపొడుగునా గోండి కల్సిన హిందీలో మాట్లాడుకుంటున్నారు.

ఆదివాసీల్లో పెద్దవాడు, మేము వెళ్ళవల్సిన గ్రామ మునీమ్ అని తరువాత తెల్సింది!

రాత్రి పదకొండు గంటలకు మేమా గ్రామం చేరాం. మునీమ్ ఇంటికే వెళ్ళాం.

కాళ్ళూ చేతులూ కడుక్కుని, ఇంట్లోకి వెళ్ళి, మా సంచుల్ని గుంజలకు తగిలించి మంచంమీద కూచున్నాం నేనూ సహర్ష, తారాచంద్ ఇంటి యజమాని మునీమ్‌తోపాటు లోపలకు వెళ్ళి మాట్లాడుతూన్నాడు. బహుశ, ఆ రాత్రి మేము అక్కడ వుండడాన్ని గురించి, గ్రామ పరిస్థితిని గురించి మాట్లాడుతూన్నాడనుకున్నాను!

మేము గ్రామంలోకి వెళ్ళిన దగ్గర్నుండి కల్సిన ప్రతి ఒక్క ఆదివాసి కరచాలనం చేసి లాల్‌సలామ్ చెప్పటం ఓ ప్రత్యేకత అనిపించింది.

అక్కడ ఆదివాసీల్లో పార్టీ ఎంతగా చొచ్చుకుపోయిందంటే – ప్రతి ఒక్కరూ అన్నలకు లాల్‌సలామ్ చెప్పి, కరచాలనం చేసి – పార్టీ పట్ల తనకు గల అచంచల విశ్వాసాన్ని చాటుతారు!

అక్కడవున్న వాళ్ళు దాదాలం (పార్టీ కామ్రేడ్లు) వచ్చామని, ఎంతో ఆప్యాయతను కనబరచారు.

వసారాలో నెగడు మండుతోంది. దాదాలు ఈ ప్రాంతానికి వచ్చాక వనవిభాగ్ వాళ్ళ అత్యాచారాలు అంతం అయ్యాయనీ, ఆదివాసీలు తమ కుటుంబానికి అవుసరమైన కట్టెను స్వేచ్ఛగా తెచ్చుకోగలుగుతున్నారని తెల్సింది.

తారాచంద్ వసారాలోకి వచ్చాడు. మండుతూన్న దుంగల్ని చూపుతూ "ఆ మొద్దులు ఎప్పుడూ అలాగే మండుతూంటాయా?" అని అడిగాను.

"అవి రాత్రింబగళ్ళు అలా మండుతూనే వుంటాయి! వీళ్ళకు కప్పుకోను దుప్పట్లూ అవీ వుండవు. రాత్రిపూట కుటుంబ సభ్యులు ఆ మంట చుట్టూ పడుకుంటారు!" అని చెప్పాడు తారాచంద్.

ఇంతలో 'కాలీచాయ్' తెచ్చి ఇచ్చారు తలా కొంచం. పాలు కలవని ఒట్టి టీ డికాక్షన్‌ను 'కాలీచాయ్' అంటారు. ఆదివాసీలు ఆవుల్ని పెంచుతారు. ఐతే, పాలు

# నిరసన

కారెంపూడి మార్కేండేయ

శంకర్ పిట్ ఆఫీసులో ప్యూన్‌గా ఫిల్లర్‌గ పని చెయ్యంగ దెబ్బతాకి అన్ ఫిట్టయి సర్ఫేసు మజ్దూరుగా వచ్చిండు. పది గంటలు కావొస్తుంది. సారులందరికీ నాస్తాలూ, చాయ్‌లూ అందించి, కప్పులు కడుగుతున్నడు. రైటర్ సాబులంతా స్ట్రైక్ రిపోర్ట్ తయారుచేస్తూ బిజీగా వున్నరు. బయట యేదో లొల్లి అయితాంది. పనిని గట్లనే ఆపి శంకర్ బయటకురికి అచ్చిండు. అక్కడ ఒక పొల్లగాడ్ని – పద్దెనిమిదేల్లుండొచ్చు – పోలీసులు లాక్కెళ్తున్నారు. ఆ దృశ్యం చూసి రక్తం వేడెక్కింది శంకర్‌కు.

"ఏంది మల్లవ్వా... ఏమయినాదే?" బయటనే వున్న లేడీ మజ్‌దూర్‌ను అడిగిండు. ఆమె వయస్సు యాభై పైనే వుండొచ్చు. చెవులకు గంటీలూ – కాళ్ళకు కడియాలూ వున్నయ్. చీరె గోచీకట్టు కట్టింది.

"ఏం చెప్పాల శంకరీ – ఆ పొల్లగాడిని పోలీసోల్లు పొల్లు పొల్లున కొట్టుకుంట తీసుకుపో బడ్తిరి. బాడ్‌కవ్‌లు – నిన్న గట్లనే అన్నను చంపింద్రు గదా! ...." మల్లవ్వ చెప్పుకపోతోంది.

శంకర్‌కు అన్న ముఖం యాదికొచ్చింది. నిన్న పోచమ్మ గుడి దగ్గర చూసిన అన్న నిర్జీవమైన ముఖం కళ్ళలో మెదిలింది.

ఎదురుగా ఒక ఎస్.ఐ., ముగ్గురు కానిస్టేబుల్లు వున్నరు. వాళ్ళలో ఇద్దరు మఫ్టీలో వున్నరు. యస్.ఐ. దొడ్డికాళ్ళతో నడుస్తూ "ఎక్కరా – నా కొడకా...

జీపెక్కు" అని పిల్లగాడ్ని కాలర్ పట్టుక నెడుతున్నడు. వాడు గజగజ వణుకుతున్నడు.

"నాకేం తెల్వదుసారూ - నేనేమీ అనలే - నేను సప్న కంగన్‌హాల్లో పనిచేస్తున్న సార్ - నాకేమీ తెల్వదీ.." పిలగాడు నెత్తిబాదుకుంటూ మొత్తుకుంటున్నాడు.

"నోర్మూయ్ రా - మాట్లాడ్తవ్ బే?" అని స్టంప్‌తో ఒక కానిస్టేబులు - తెల్లఅంగి, జీన్స్ పాయింటూ వేస్కున్నవాడు- పిలగాని మోకాళ్ళ మీద కొడుతున్నడు.

పిల్లగాడు ఏడ్సుకుంటనే జీపెక్కిండు. ఇదంతా చూస్తున్న ఒక ముసిలాయిన "ఏదో సారూ - మొదటిసారికి వదిలెయ్యరాదుండ్రి?" అన్నడు. పెద్దాయన బక్క గున్నడు. నెరసిన నెత్తి - బక్క సెంపలు - గుంటలుపడ్డ కళ్ళు - ఆయన కాంటీన్‌లో కుక్. యస్.ఐ. ముందర కొచ్చి - "ఈడు మీ వాడా?" అని అడిగిండు. పెద్దాయన వెనక్కి తగ్గి "మావాడు - కాదులే సార్" అనుకుంటూ కాంటీన్‌లోకి పొయ్యిండు.

"నాకేం తెల్వదు సార్ - మీకు దణ్ణం పెడ్తా నేనేమి అనలే.." పిలగాడు.

"అక్కడ అగ్గిపెట్టింది నువు కాదురా బాడ్కోవు?"

"అయ్యో సార్ - నాకేమి తెల్వది - నేను షాపుల పని చేస్కుంటన్న. ఇయ్యాల బంద్ కదా! క్రికెట్టాడదామని వచ్చిన. రోజూ చాలా మంది ఆడుతుంటరు ఈయేలనే నేనొచ్చినా - నాకేమి తెల్వదీ..."

జీపులనే ఈ లొల్లి జరుగతాంది. చుట్టుపక్కల సర్కార్ తుమ్మల్లో తుప్పల్లో అంగుళం వదలకుండా వెతికిన పీ.సీ.లు వచ్చిండ్రు. ఒకడి చేతిలో క్రికెట్ బ్యాటుంది. జీపు కదిలిపోయింది. ఎఱ్రమొకపు డ్రైవర్ జీపును టూటౌన్‌కెల్లి తిప్పిండు.

"ఏమయింది వాడేం చేశాడు?" అనుకుంటా హెడ్‌క్లర్క్ రాజేశం బయటకచ్చిండు. కుదురైన బొజ్జ- బట్టనెత్తి- ఛత్వారం అద్దాలతో అదోరకంగా వున్నడు.

"మనాపీసు పక్కపొంటే కాళీజాగల పొల్లగాండ్లు క్రికెట్టాడతండ్ల సారూ - అయితే ఇయ్యాల సమ్మె పెట్రోలింగు జీపు వచ్చింది - మనకిది మామూలే గదా! ముందుగాల మఫ్టీలో వున్న వాళ్ళు పోరగల్లున్న దిక్కు పోయినరు. పిలగాల్లు ఇదేమీ చూడక ఆడుకుంటండ్లు. అంతలో ఒకడు 'అరరే పోలీసు జీపురా' అన్నడంట. 'అయితే మనకేంది? మనం ఆడుకుందం' అని ఈ పోరడు అన్నడంట.

# నివురుగప్పిన నిప్పు

సముద్రుడు

మల్లేశన్న టేలిప్పిండు. ఎండ సురసురమంటుంది.

“ఈనాడొచ్చిందన్నా?”

“రాలేదు తమ్మి” అంటు చాయ్ చేస్తుండు. ఇంతలో ఒక గుంపు మైక్‌ల పాటలు పాడుకుంటూ వచ్చింది. అందులో ఒకాయన “ప్రభూ! నేను పాపిని, నన్ను క్షమించుము” అని ఇంకేందేదో అంటు తెగ బాధపడుతుండు. జెరసేపైనంక అందరిని ఏదో గుడికి రమ్మని చెప్పి వెళ్లిపోయిండ్లు. ఇంతలోకి ఏందో తిట్టుకుంటు రాజం వచ్చి “నీ యవ్వ! నేనేదో టైక్ గురించేమోననుకుని పన్నోన్ని లేత్తి. ఏందంటవ్ అది చంద్రన్నా!” అని నన్నడిగిండు.

“కిరస్తానీపోళ్ళు. ఆల్ల గుడికి రమ్మంటంద్రు, దేవుని గురించి ఏమో చెప్తరట...

“ఔ బాంచన్! అయినా సాత్రం అట్టిగనే పుట్టిందా! ఇల్లు గాలి ఒకడేడ్తంటే సూర్ల సుట్టగాలి ఒకడేడిసిండట. నీ యవ్వ! ఓ దిక్కు బాయిలన్ని టైక్‌లున్నాయిరా భగవంతుడా ఎట్లరా! అని మనమేడ్తంటే...”

“ఓ రాజం! దొరట దిగమంటుంద్రేమో దిగరాదుర్రి సప్పుడు సెయ్యక? ఏమిటికొచ్చిన టైక్‌లివి చెప్పు మన ముఖ్యమంతిరిగూడ దిగమనే చెప్పింద్రు నిన్న పేపర్ల...” మల్లేశం ఏదో మజాక్ చెయ్యబోయిండు. గాని రాజం ముఖం. ఏదోరంది. “ఔ బాంచెన్! బొగ్గుల పని జెత్తన్నమని పైగా బొగ్గు తిని బతుకుమని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Arunatara+Kathalu+Volume+16**

* * *